
2లో

## కోర్టు గేట్ వద్ద ఆందోళనకు దిగిన అడవి బిడ్డలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 12 శనివారం సంపుటి : 28 సంచిక : 244

### వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో

## ఎమ్మెల్యే ముత్తుముల దంపతుల ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాల్లో శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిధులుగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారి సతీమణి పుష్పలీల పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు శ్రీ కృష్ణ దేవస్థాన కమిటీ లక్ష రూపాయల విరాళం



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): పట్టణం లోని శ్రీ కృష్ణ దేవస్థానం కమిటీ సభ్యులు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు ఆలయం తరుపున తమ వంతు సహకారంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలు 2లో

### నిత్యవసరాలు అధిక ధరలకు అమ్మితే

## కఠిన చర్యలు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 11): రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులో ఉంచే ప్రక్రియలో భాగంగా తక్కువ ధరలకు నిత్యవసర సరుకులు పంపిణీ ప్రక్రియను శుక్రవారం మార్కాపురం లోని 5 సూపర్ మార్కెట్లు,10 హోల్ సేల్ దుకాణాల్లో ప్రారంభించారు.తహశీల్దారు చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమంలో టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి,రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునలు తగ్గించిన ధరలకు నిత్యావసరాలను ప్రజలకు అందజేశారు. వీటిలో పామాయిల్ కిలో ధర రూ. 125 నుండి రూ. 110 కు, సన్ ఫ్లవర్ ఆయిల్ కిలో రూ. 138 నుండి రూ. 124 కు,టమోటా కిలో రూ. 80 నుండి రూ. 50 కు,ఉల్లిపాయలు కిలో రూ. 55 నుండి రూ. 35 కు తగ్గించి ధరలు నిర్ణయించడం జరిగిందని, సదరు దుకాణ యజమానులు నిత్యవసర వస్తువుల ధరలను పై రేట్లకు మించి అమ్మిన యడల చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, తెదేపా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వృద్ధుడు మృతి




అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 11): మండల కేంద్రమైన తర్లుపాడు రైల్వే గేట్ తర్లుపాడు రైల్వేస్టేషన్ కు మధ్యలో గల బ్రిడ్జి వద్ద రైలు కింద పడి 2లో

## కోర్టు గేట్ వద్ద ఆందోళనకు దిగిన అడవి బిడ్డలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 11): దోర్నాల మండలంలోని అటవీప్రాంతంలో అలుగు జంతువు వేట కేసులో అటవీశాఖ అధికారులు 12 మందిని అదుపులో తీసుకున్నారు.రెండు రోజుల క్రితం ముగ్గురిని కోర్ట్ లో హాజరు పరుచగా, న్యాయమూర్తి రిమాండ్ కు పంపించారు.మరో తొమ్మిది మందిని శుక్రవారం మార్కాపురం కోర్టులో హాజరు పరిచారు. తమ వారిని ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కేసులో ఇరికించారని, వేధిస్తున్నారని అరెస్టు అయిన వారి బంధువులు కోర్టు గేటువద్ద నిరసనగా ధర్నా నిర్వహించారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

## వరద బాధితులకు శ్రీ కృష్ణ దేవస్థాన కమిటీ లక్ష రూపాయల విరాళం

మొదటి పేజీ తరువాయి

చెక్కు ద్వారా ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో దాతలు బైలడుగు బాలయ్య,బుడతా మధుసూదన్ రావు, నంద్యాల శ్రీనివాసులు, చల్లా రమేష్, మొరస బాల గురవయ్య యాలగాని వెంకటేశ్వర్లు, దారం గురవయ్య, బోనేని వేణుగోపాల్, ఇరగనబోయిన రవికాంత్, రంపే గంగయ్య, చల్లా రవికాంత్, చల్లా రాజనరసింహ, కుమ్మరి పాండు, చల్లా బాల నరసింహులు, మర్రిబోయిన చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వృద్ధుడు మృతి

మొదటి పేజీ తరువాయి

వ్యక్తి మృతి చెందాడు.మృతుడు మార్కాపురం మండలం గొట్టిపడియ గ్రామము బోయ సామాజిక వర్గానికి చెందిన నల్లబోతుల కోటయ్య తండ్రి చిన్న పాపయ్య(78) గా జిఆర్ పి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణారెడ్డి, డి.అనంత, ఆర్ పి ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఈ పుల్లారెడ్డి మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.

## రోడ్డుకు అడ్డంగా ప్రభుత్వ ఆసుపత్రి బోర్డు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): పట్టణంలోని పి ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ఆసుపత్రి బోర్డు రోడ్డు మీద దర్శనమిస్తోంది పాతబడ్డ ప్రభుత్వ ఆసుపత్రి బోర్డు. అసలు ఈ బోర్డు ఎందుకు తీయలేదు గత ఆరు నెలలుగా ఈ బోర్డు ఇలాగనే ఉంది రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు అంటున్నారు. కోర్టుకు వెళ్లే వారికి, పిఆర్ కాలనీ నుండి గిద్దలూరు వచ్చు వాళ్లకు అడ్డంగా దర్శనమిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి బోర్డును ప్రాణహాని జరిగితే తప్ప బోర్డు తొలగించరా? అని కాలనీ వాసులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ బోర్డును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## మూడు నెలలుగా వృధాగా పోతున్న త్రాగునీరు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): మండలంలోని సింగంపల్లి గ్రామంలో ప్రభుత్వ స్కూలు దగ్గర ఉన్న కొళాయి వద్ద మూడు నెలల నుండి వాటర్ లీకేజీ అవుతున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో నీరు లేక రైతులు అలమటించి పోతున్నప్పటికీ సింగం పల్లె గ్రామంలో ఇలా మూడు నెలలుగా నడి రోడ్డు మీద నీరు వృధా అవుతున్న ప్రజలు అధికారులకు చెబుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని సింగంపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిన పైపును సరిచేసి ఆ గుంతను పూడ్చాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## ముద్దసానమ్మ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన రూరల్ ఎస్సై అంకమ్మ రావు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 11): మండలం లోని జమ్మన పల్లె గ్రామ సమీపంలో వెలసిన ముద్దసానమ్మ అమ్మవారు దసరా శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారుధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మరావు అమ్మవారికి సారె సమర్పించారు.కోరిన కోర్కెలు అమ్మవారు తీరుస్తారనే నమ్మకంతో భక్తులు నలుమూలల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## తక్కువ రేట్లకే నిత్యావసరాలను ప్రజలు వినియోగించుకోవాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): తక్కువ రేట్ల కే నిత్యావసరాల అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి,కమిషనర్ దేవుండ్ల వెంకట దాసు లు తెలిపారు. నగర పంచాయతీ ప్రక్కన గల పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద శుక్రవారం సాయంత్రం 5 గంటలకు టమాటాలు కేజీ రూ. 50,ఉల్లిగడ్డలు కేజీ రూ. 35, పామాయిల్ 110,సన్ ఫ్లవర్ నూనె 124 లకు ప్రభుత్వం వారు నిర్దేశించిన రెట్ల కు పై వస్తువులు అమ్మే విధముగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ అవకాశమును పట్టణ ప్రజలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ దేవుండ్ల వెంకట దాసు, గిద్దలూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ పాముల వెంకట సుబ్బయ్య, వార్డ్ కౌన్సిలర్స్, కోఆప్షన్ మెంబెర్ లు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జాన్ సుందరం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 11): మండల ఎంపీడీవోగా ఎస్.జాన్ సుందరం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు బాధ్యతలను తీసుకున్నారు. ఈయన జడ్పీ ఆఫీస్ లో ఏవోగా పనిచేస్తూ బదిలీపై పెద్దారవీడు ఎంపీడీవో గా వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో రాజకుమార్ త్రిపురాంతకం బదిలీ అయ్యారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం పాలన పరమైన అనేక అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## డా. ఆదాం కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): పదోన్నతి పొంది ప్రజావైద్యశాలకు సూపరింటెండెంట్ గా వచ్చిన సందర్భంగా డాక్టర్ ఆదాం ను తెదేపా నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గిద్దలూరు మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, జయరామిరెడ్డి, మునిస్వామి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విజయలక్ష్మి అలంకారం లో భక్తులకు దర్శన మిచ్చిన రాజ్యలక్ష్మి అమ్మవారు



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 11):పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి నవరాత్రుల మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. తొమ్మిదవ రోజు శుక్రవారం శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారువిజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు అమ్మవారినినేత్రపర్వంగా అలంకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారుభక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి సేవలో మాచర్ల ఎమ్మెల్యే



అగ్ని న్యూస్,త్రిపురాంతకం (అక్టోబర్ 11): త్రిపురాంతకం లోని శ్రీమత్ బాలత్రిపుర సుందరీదేవి అమ్మవారి సేవలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు.వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి కి కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేపించి,వేద ఆశీస్సులు అందించారు. శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఈ నెల 17 న వాల్మీకి జయంతి



## - రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఏపి ప్రభుత్వం నిర్ణయం

అగ్ని న్యూస్,అమరావతి: ఏపీలో ఈనెల 17న వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని అధికారులను, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల నేతృత్వంలో ఈ కార్యక్రమంజరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి వేడుకను అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని మంత్రి సవిత తెలిపారు.

# 13 షాపులకు 230 దరఖాస్తులు



## - ఎక్సైజ్ సిఐ జయరావు

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 11): గిద్దలూరు సర్కిల్ పరిధిలోని గిద్దలూరు అరబన్, గిద్దలూరు రూరల్, కొమరోలు,రాచర్ల మండలాలకు సంబంధించిన 13 మద్యం షాపులకు గాను 230 దరఖాస్తులు వచ్చినట్లు గిద్దలూరు ఎక్సైజ్ సిఐ జయరావు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తులన్నిటిని ఈనెల 14వ తేదీ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో లాటరీ పద్ధతిలో డ్రా తీస్తారని తెలిపారు. లాటరీ తగిలిన వారు ఈనెల 16 వ తేదీ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం



(అగ్ని ప్రతినిధి, విజయవాడ)దసరా నవరాత్రులను పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ అమ్మవారిని శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దామచర్ల దంపతులకు వేద ఆశీస్సులు అందించారు. అనంతరం తీర్ధప్రసాదాలు అందచేశారు.



# మార్కెట్ యార్డ్ వద్ద కొండచిలువ

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 11): మార్కెట్ యార్డ్ వద్ద కొండచిలువ ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం తో స్నేక్ క్యాచర్ నిరంజన్ రంగంలోకి దిగారు. చాకచక్యంగా వ్యవహరించి కొండచిలువను పట్టుకున్న ఫారెస్ట్ స్నేక్ క్యాచర్ నిరంజన్ ను పలువురు అభినందించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



మార్కాపురం నియోజక వర్గ ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఆర్యవైశ్య సోదరులకు ,
కూటమి నాయకులకు
విజయదశమి
శుభాకాంక్షలు
శ్రీ యక్కలి కాశీవిశ్వనాధం
మాజీ ఛైర్మన్ : శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం, మార్కాపురం




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
KITS
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with
NAAC
ACCREDITATION
in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS



మార్కాపురం నియోజక వర్గ ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఆర్యవైశ్య సోదరులకు , కూటమి నాయకులకు
విజయదశమి
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్
మాజీ మునిసిపల్ ఛైర్మన్, మార్కాపురం
టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి




08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

RK అగ్ని న్యూస్ The Power Of Truth







# మార్కాపురం పరిసర ప్రాంత ప్రజానీకానికి, మిత్రులకు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులకు విజయదశమి శుభాకాంక్షలు



గమనిక : 14.10.2024
సోమవారం రాత్రి శ్రీ మహిషాసుర మర్దనీ
అలంకారంతో పులివాహనం పై
అమ్మవారి గ్రామోత్సవం
నిర్వహించబడును

దేవి నవరాత్రులలో కామధేనువు కల్పవల్లి అయిన
శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి అమ్మవారిని
దర్శించి .... తరించండి



శ్రీ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ శ్రేష్ఠి
అధ్యక్షులు

శ్రీ సూరె వెంకట సుబ్బారావు శ్రేష్ఠి
కార్యదర్శి

శ్రీ రామడుగు వెంకటరమేష్ శ్రేష్ఠి
కోశాధికారి

## ఉపాధ్యక్షులు



శ్రీ చాటకొండ నాగరాజు శ్రేష్ఠి | శ్రీ పెరుమాళ్ళ కోటేశ్వరరావు శ్రేష్ఠి | శ్రీ సకలా నరసింహులు శ్రేష్ఠి | శ్రీ నారాయణం రమేష్ శ్రేష్ఠి | శ్రీ గొనుగుంట్ల త్రివిక్రమరావు శ్రేష్ఠి



శ్రీ కందేపు రంగయ్య శ్రేష్ఠి | శ్రీ బుశ్శెట్టి నారాయణ శ్రేష్ఠి | శ్రీ పానుగంటి రామసతీష్ శ్రేష్ఠి | శ్రీ గెల్లి ప్రసాద్ శ్రేష్ఠి | శ్రీ బుశ్శెట్టి కిషోర్ శ్రేష్ఠి | శ్రీ మోదాల ప్రసాద్ శ్రేష్ఠి

## సహాయ కార్యదర్శులు



శ్రీ బొగ్గరపు వెంకట సుబ్బారావు శ్రేష్ఠి | శ్రీ రామడుగు వెంకట సుబ్బారావు శ్రేష్ఠి | శ్రీ మద్దుల రాఘవేంద్రగుప్త శ్రేష్ఠి | శ్రీ కొప్పరపు రాఘవేంద్ర కుమార్ శ్రేష్ఠి | శ్రీ పైడిమర్రి మురళి శ్రేష్ఠి | శ్రీ బైసాని కిషోర్ బాబు శ్రేష్ఠి | శ్రీ గొంట్లా శ్రీధర్ శ్రేష్ఠి | శ్రీ బైసాని కోటేశ్వరరావు శ్రేష్ఠి | శ్రీ పాదర్తి ఆంజనేయులు శ్రేష్ఠి | శ్రీ కామిశెట్టి సురేష్ శ్రేష్ఠి

## సభ్యులు



శ్రీ భూమా శ్రీకాంత్ శ్రేష్ఠి | శ్రీ చలువాది మురళీకృష్ణ శ్రేష్ఠి | శ్రీ సూరె కేశవరావు శ్రేష్ఠి | శ్రీ అయితా వెంకటేశ్వర్లు శ్రేష్ఠి | శ్రీ యేల్చూరి శేషగిరిరావు శ్రేష్ఠి | శ్రీ కనమర్లపూడి మస్తాన్‌రావు శ్రేష్ఠి | శ్రీ యెలుగూరి పాపారావు శ్రేష్ఠి | శ్రీ యేల్చూరి కృష్ణకిషోర్ శ్రేష్ఠి | శ్రీ పోతుగంటి శ్రీధర్‌కుమార్ శ్రేష్ఠి | శ్రీ పాదర్తి రమేష్ శ్రేష్ఠి | శ్రీ మొగిలి సుబ్రహ్మణ్యం శ్రేష్ఠి



శ్రీ యిమ్మడిశెట్టి లక్ష్మీసుబ్బారావు శ్రేష్ఠి | శ్రీ కొప్పరపు వెంకట సత్యనారాయణ శ్రేష్ఠి | శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు శ్రేష్ఠి | శ్రీ పరిమి వెంకటేష్ శ్రేష్ఠి | శ్రీ గోళ్ళ వెంకట రమణబాబు శ్రేష్ఠి | శ్రీ టంగుటూరి చిన్న సుబ్రహ్మణ్యం శ్రేష్ఠి | శ్రీ చిర్లంచెర్ల సతీష్ శ్రేష్ఠి | శ్రీ మొగిలి శ్రీనివాసరావు శ్రేష్ఠి | శ్రీ చక్కా వెంకటేశ్వర్లు శ్రేష్ఠి | శ్రీ కొనగండ్ల వెంకటసుబ్బయ్య శ్రేష్ఠి s/o సుబ్బయ్య | శ్రీ లింగం పూర్ణచంద్రరావు శ్రేష్ఠి

**శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి దేవస్థానం పాలకమండలి, మరియు కో ఆప్షన్ సభ్యులు - మార్కాపురం**

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)